

ఆస్తి పన్నుపై వడ్డీలో 90 శాతం రాయితీ

కాగజ్‌నగర్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఆస్తి పన్నుపై వడ్డీలో 90 శాతం రాయితీ ఇచ్చేందుకు అవకాశం కల్పించిందని మున్సిపల్ కమిషనర్ అంజయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బకాయిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

టీకాపై ఆరా

బెజ్జూరు, మార్చి 26(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని టీకాపై బుధవారం స్టేట్ ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అఖిల్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిని సందర్శించిన ఆయన సిబ్బందితో మాట్లాడి ఎంత మందికి టీకాలు వేశారు. నిలువ ఉన్న టీకా తదితరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టాక్ రిజిస్టర్లు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట సూపర్‌వైజర్ శారద, ఫార్మసిస్టు ఆయూష, ఏఎన్‌ఎంలు తదితరులు ఉన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి


కాగజ్‌నగర్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): వివిధ గ్రామాల్లో పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీవో రమేశ్ అన్నారు. మండలంలోని డాడనగర్, రాంనగర్, కోసిని గ్రామాల్లో బుధవారం ఎంపీడీవో పర్యటించారు. పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఏపీవో బుచ్చన్న తదితరులు ఉన్నారు.

మూతపడ్డ దాల్‌మిల్లులు

- నిరుపయోగంగా యంత్ర పరికరాలు
- పట్టించుకోని అధికారులు
- మహిళా సంఘాలు, రైతులకు నష్టం
- ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటే ప్రయోజనం



మూలనపడ్డ యంత్ర పరికరాలు



తిర్యాణి మండలంలో మూసి ఉన్న దాల్‌మిల్లు

ఆసిఫాబాద్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఏర్పాటు చేసిన దాల్‌మిల్లులు అధికారులు పట్టించుకోవడంతో మూతపడ్డాయి. గిరిజన మండలాల రైతులు పత్తితో పాటు వరి, జొన్న, కంది తదితర పంటలను సాగు చేస్తుంటారు. వీరు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక దళారులకు విక్రయించి నష్టపోవాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. ఈ నేపథ్యంలో కంది, జొన్న సాగు చేసుకునే గిరిజన రైతులను ఆదుకోవాలన్న ఉద్దేశంతో వనబంధు కల్యాణ యోజన కింద ఐటీడీఏ ఆధ్వర్యంలో 2017లో జిల్లాలోని వాంకిడి, తిర్యాణి మండలాలలో దాల్ మిల్లులను నెలకొల్పారు. ఒక్కో కేంద్రంలో రూ.7.80లక్షలు ఖర్చు చేసి యంత్రాలను ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణతో ఇటు గిరిజన రైతులకు గిట్టు బాటు ధర లభించింది. మరోవైపు మహిళా ఉత్పత్తిదారు సంఘాలకు వాటా రూపేణా లాభాలు అందాయి. ఇవి కొన్నేళ్ల పాటు మంచి ఫలితాలు ఇచ్చాయి. కొంతకాలం అనంతరం వాటి నిర్వహణను అధికారులు పట్టించుకోకపోవడంతో మిల్లులు మూతపడ్డాయి. ఫలితంగా రైతులు, మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి లేకుండా పోతోంది

అప్పటి ఐటీడీఏ పీవో చొరవతో..

గిరిజన మహిళా సంఘాలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో అప్పటి ఐటీడీఏ పీవో ఆర్వీ కర్ణన్ దాల్ మిల్లుల ఏర్పాటుకు కృషి చేశారు. 2017లో వాంకిడి, తిర్యాణి మండల కేంద్రాల్లో రూ.7.80 లక్షలతో మినీ దాల్‌మిల్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాంకిడిలో దాల్ మిల్‌తో పాటు అదనంగా జొన్న పిండి, రవ్వ తయారు చేసేందుకు రూ. 4 లక్షలతో యంత్రాలను ఏర్పాటు చేశారు. కెరమెరి మండలంలో దాల్‌మిల్లు ఏర్పాటు చేయకపోగా ఉత్పత్తిదారు సంఘాల ఆధ్వ ర్యంలో కందుల కొనుగోలు చేపట్టారు. ఇక్కడ కొనుగోలు చేసిన కందులను దాల్‌మిల్లులో పప్పు తయారు చేసి విక్రయించే వారు. తయారు చేసిన పప్పును ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేసేవారు.

పర్యవేక్షణ కొరవడి..

కొన్నాళ్లపాటు దాల్‌మిల్లులు లాభాల బాటలో కొనసాగాయి. మహిళా సంఘాలకు సైతం లాభాల వాటా అందేది. క్రమేణా ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడి, కింది స్థాయి అధికారుల పట్టనితనంతో అవి నష్టాల బారినపడ్డాయి. దీంతో మూడేళ్లుగా దాల్ మిల్లులు మూలన పడ్డాయి. ఉన్నతాధికారులు చొరవ చూపకపోవడంతో కందుల కొనుగోళ్లు సైతం నిలిచి పోయాయి. ఫలితంగా లక్షల రూపాయల విలువైన యంత్రాలు నిరుపయోగంగా మారాయి. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రవీణ్‌కుమార్

బెజ్జూరు, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రవీణ్‌కుమార్ అన్నారు. బెజ్జూరు మండలంలోని పాపన్నపేట, గబ్బాయి, తలాయి, కుకుడ గ్రామాల్లో బుధవారం పర్యటించారు. గ్రామాల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గబ్బాయి గ్రామంలో అటవీ శాఖ అధికారులు చెరువు మరమ్మతులకు అడ్డుకుంటున్నారని గ్రామస్థులు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. తలాయి గ్రామంలోని శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట నాయకులు శ్యాంరావు, రాజు, సారయ్య, తిరుపతి, మోహన్, ఖాజామైనోద్దీన్, శంషుద్దీన్, రాజలింగు, లచ్చన్న, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

పదవీకాలం పొడిగింపు అభినందనీయం



పీఏసీఎస్ చైర్మన్, డైరెక్టర్‌లను సన్మానిస్తున్న సీఈవో

సిర్పూర్(టి), మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మా పదవీ కాలం పొడిగించడం అభినందనీయమని పీఏసీఎస్ చైర్మన్ బాపు అన్నారు. పీఏసీఎస్ కార్యాలయంలో సీఈవో రాకేష్ చైర్మన్‌తో పాటు సభ్యులను బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ ఫిబ్రవరి 14వ తేదీకి వారి పదవీ కాలం ముగిందని చెప్పారు. కాని ప్రభుత్వం ఆగస్టు వరకు పొడిగించడంతో వారే పదవిలో కొనసాగుతారని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది అనూష, మౌనిక, స్వరూప్, సురేష్, డైరెక్టర్‌లు రాజు, పొచానాయక్, మహేష్, జానాబాయి, కబీర్ తదితరులు పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి



వాలీబాల్ పోటీల విజేతకు బహుమతి అందజేస్తున్న ఏఎస్పీ ప్రభాకర్‌రావు

కౌటాల, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని ఏఎస్పీ ప్రభాకర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మూడు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు బుధవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో ఏఎస్పీ పాల్గొని బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని చెప్పారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని అన్నారు. యువత అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. కుటుంబ సభ్యులను సైతం అప్రమత్తం చేయాలని సూచించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు. ఓడిన వారు మరోసారి గెలుపు కోసం ప్రయత్నించాలని సూచించారు. మొదటి బహుమతి గెలుచు కున్న బెజ్జూరు మండలం తలాయి జట్టుకు ట్రోఫితో పాటు 20వేల రూపాయలు అందజేశారు. రెండో బహుమతి గెలుచుకున్న దహెగాం మండలం కొంచెవెల్లి జట్టుకు కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం ట్రోఫితో పాటు 15వేల రూపాయలు అందజేశారు. బీసీఆర్బీ డీఎస్పీ కరుణాకర్ మూడో బహుమతి సాధించిన తిర్యాణి జట్టుకు ట్రోఫితో పాటు పదివేల రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో కౌటాల సీఐ రమేశ్, కాగజ్‌నగర్ డివిజన్‌లోని ఎస్సైలు, సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకత కోసమే ప్రజావేదికలు



ప్రజావేదికలో వివరాలు తెలుసుకుంటున్న డీఆర్‌డీవో దత్తారాం

రెబ్బెన, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత కోసమే ప్రజావేదికలు నిర్వహిస్తున్నామని డీఆర్‌డీవో దత్తారాం అన్నారు. రెబ్బెన మండల కేంద్రంలో బుధవారం 15వ విడత ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు చోటు చేసుకోకుడదని ఉద్దేశంతోనే ఆయా పనులకు సంబంధించి ఏటా తనిఖీ చేస్తున్నామని చెప్పారు. 2024-25 వార్షిక సంవత్సరంలో రెబ్బెన మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా రూ.1.58 కోట్ల పనులు చేపట్టామని అన్నారు. ఆయా పనులపై గ్రామ స్థాయిలో విచారణ జరుపగా, విచారణ బృందం పలు ఫిర్యాదులను తమ దృష్టికి తెచ్చిందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో జరిగిన పనులకు సంబంధించి కూలీలకు డబ్బులు చెల్లించడంలో బీపీఎంలు ఇబ్బందులు పెడుతున్నట్లు చెబుతున్నారని అన్నారు. గ్రామ కార్యదర్శులు ఉపాధి హామీ పనుల వివరాలను గ్రామ పంచాయతీ బోర్డుపై పొందుపర్చాల్సి ఉండగా పట్టించుకోవటం లేదన్నారు. పలు గ్రామాల్లో రికార్డుల్లో మొక్కలు నాటినట్టు చూపించారని అన్నారు. వివరాలు అక్కడ ఉన్న మొక్కల వివరాలకు ఏ మాత్రం సరిపోక పోవడం విచారకరమని చెప్పారు. తక్షణమే తమ రికార్డుల్లో తక్కువగా ఉన్న మొక్కలను తిరిగి పెట్టాలని కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. ఏపీవో పర్యవేక్ష లోపం ఉందని, పద్ధతి మార్చుకోవాలని సూచించారు. గ్రామసభల ఆమోదం లేకుండానే పనులు చేయడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఉపాధి హామీ పని స్థలాల్లో కూలీలకు సరిపడా సౌకర్యాలు కల్పించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించినట్టు తనిఖీల్లో స్పష్టంగా తేలిందన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్యదర్శులకు షోకాజు నోటీసులు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకరమ్మ, శ్రీనివాస్, హెచ్ ఆర్ మేనేజర్ మల్లేష్, ఏపీవోలు రాంమోహన్‌రావు, బుచ్చయ్య, ఏపీఎం వెంకటరమణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం..

- కెరమెరి, (ఆంధ్రజ్యోతి): కెరమెరి రేంజ్‌లో డిప్యూటీ ఆర్వోగా పని చేసిన బి.నాగేశ్వర్‌గౌడ్ బదిలీపై బాసన జోన్‌కు వెళ్లడంతో బుధవారం ఎఫ్ఆర్వో మజారుద్దీన్, సిబ్బందితో కలిసి సన్మానించారు.
- ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): మున్నూరు కాపు సంఘ స్థలంలో వెలిసిన మైసమ్మ ఆలయ వార్షికో త్సవాన్ని పురస్కరించుకుని వేదపండితులు సంతోష్ శర్మ ప్రత్యేక పూజలు చేపట్టారు.
- బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): మండల కేం ద్రంలోని ఇందిరమ్మ మోడల్ గృహాన్ని తహసీల్దార్ భూమేశ్వర్ పరిశీలించారు.
- కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఆయా కేంద్రాల్లో ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబు ఆధ్వర్యంలో జ్యూస్ పంపిణీ చేశారు.
- కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ ఈసుగాం గ్రామంలో చేడపతున్న ఉపాధి హామీ పనులను బుధవారం సీఐటీయూ నాయకులు పరిశీలించారు
- రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): ఔషధాల విషయంలో నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ జి అశ్విని అన్నారు. బుధవారం రెబ్బెన మండలంలో నిబంధనలకు విరుద్ధగా ఔషధాలపై ప్రకటనలు ఉన్న కారిపోర్డ్ సిరప్‌ను సీజ్ చేశారు.

అదనపు కలెక్టర్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు



అవార్డు అందుకుంటున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్/కాగజ్‌నగర్‌టౌన్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డును అందుకున్నారు. బుధవారం హైదరాబాద్ గచ్చిబౌలిలో 2023-24 సంవత్సరానికి గాను నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ దివ్యదేవరాజన్, స్త్రీ నిధి ఎండీ విద్యాసాగర్‌రెడ్డి చేతుల మీదుగా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అవార్డును అందుకున్నారు. జిల్లాలో ఆర్థిక చేరికల ద్వారా మహిళల సాధికారతపై విశేష కృషి చేసిన జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారికి గౌరవం దక్కింది. స్త్రీ నిధి (మెప్మా) రుణాల రికవరీలో జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా మూడో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా 2023-24లో 94 శాతం రికవరీ రేటును నమోదు చేసిందని చెప్పారు. కార్యక్రమంలో స్త్రీ నిధి ఆర్‌ఎం శ్రీనివాస్, మెప్మా హెడ్ మోతిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు చేయూతనివ్వాలి

వాంకిడి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు చేయూతనివ్వాలని ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం వినేష్, భవిత కేంద్రం ఐఆర్‌పీ తిరుమల అన్నారు. మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు బుధవారం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం వినేష్, భవిత కేంద్రం ఐఆర్‌పీ తిరుమల సామగ్రి పంపిణీ చేశారు. భవిత కేంద్రంలో చదువుకుంటున్న షేక్ రైస్‌కు రెండు వినికిడి యంత్రాలు, శివశంకర్‌కు రెండు రోలెక్టివ్ వాకర్‌లు, 11 మందికి రవాణా భత్యం కింద రూ.400 చొప్పున నగదు అందించారు. తొమ్మిది మందికి నాలుగు వేల చొప్పున, 23 మందికి రూ.1600 చొప్పున, ఇద్దరికి రూ.480 చొప్పున మొదటి విడతగా రూ.1,17,760 విద్యార్థుల అకౌంట్‌లో జమ చేసినట్లు ఐఆర్పీ తిరుమల తెలిపారు. ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్వేతా, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయుల సమస్యలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావన

కాగజ్‌నగర్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలపై బుధవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు ప్రస్తావించారు. పాత్రికేయులకు ఇళ్లు, ఇంటి స్థలం కేటాయించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, హెల్త్ కార్డులు, అర్హులకు అక్రిడిటేషన్లు, హెల్త్ ఇన్సూరెన్సు కల్పించాలని కోరారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

జైనూర్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పవర్‌గూడలో బుధవారం జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్‌రావ్ సిమెంటు రోడ్డు పనులను భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటు పడుతుందన్నారు. డీసీసీ అధ్యక్షుడు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నియోజకవర్గానికి అధికంగా నిధులు తీసుకొస్తున్నారని చెప్పారు. రోడ్ల పనులు నాణ్యతగా చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ పటేల్, జన్నావార్ పవన్‌కుమార్, దౌలత్‌రావ్, సుదర్శన్, గంగారాం పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులకు భూమి పూజ

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని రహపల్లి, బూర్గుడ గ్రామాల్లో బుధవారం డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు ఆదేశాల మేరకు రూ.20 లక్షల వ్యయంతో రోడ్డు పనులకు కాంగ్రెస్ నాయకుల భూమి పూజ నిర్వహించారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతోందని చెప్పారు. సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి పనులు చేపడుతున్నందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చరణ్, వసంత్‌రావు, కలీం, శ్రీనివాస్, శివరాం, వినోద్, తిరుపతి, ప్రవీణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బోర్‌వెల్ ఏర్పాటుకు..

ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండి గ్రామంలోన కొత్తగూడ కాలనీలో నీళ్ల సదుపాయం లేనందున బుధవారం బోర్‌వెల్ ఏర్పాటుకు డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్, దత్తు, శ్యాంరావు, హరీష్, ప్రకాష్, రమేష్, పాపయ్య, సంతోష్, బుదాజీ, వంశీకృష్ణ, తులసీరాం, లింగయ్య, సాయి, పాపయ్య, లహంచు తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌కార్డు ఉన్న వారికి పని కల్పించాలి

వాంకిడి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలో జాబ్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికి ఉపాధి హామీ పథకంలో పని కల్పించాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బందితో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డులు కలిగి ఉన్న ప్రతీ కుటుంబానికి వంద రోజుల పని కల్పించాలన్నారు. పని ప్రదేశాలలో వసతులు కల్పించాలని సూచించారు. సమావేశంలో ఎంపీవో ఖాజా అజాజోద్దీన్, ఏపీవో శ్రావణ్‌కుమార్, ఈసీ మోసిన్, కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలు

ఆసిఫాబాద్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికులకు ఆర్టీసీ మెరుగైన సేవలు అందజేస్తోందని డీఎం రాజేశ్వర్ అన్నారు. స్థానికంగా బుధవారం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆసిఫాబాద్ డిపో నుంచి నడిచే బస్సుల సమయాలు, రూట్ వివరాలు తెలుసుకోవడం ఇక సులభతరం కానుందని చెప్పారు. ప్రయాణికులు 9493282510 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చని సూచించారు.

ప్రైవేటు వాహనాలే దిక్కు

» పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు విద్యార్థుల అవస్థలు



ప్రైవేటు వాహనాల్లో పరీక్షా కేంద్రానికి వచ్చిన విద్యార్థులు

దహెగాం, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోని పదో తరగతి విద్యార్థులకు ఆర్టీసీ సౌకర్యం లేక పోవడంతో ప్రైవేటు వాహనాలే దిక్కు అవుతున్నాయి. మంచిర్యాల ఆర్టీసీ బస్సులు మండల కేంద్రానికి రాకపోకలు సాగిస్తున్నా విద్యార్థుల పరీక్ష సమయంలో లేకుండా పోయాయి. దీంతో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఆటోలు, ఇతర వాహనాల్లోనే రాకపోకలు సాగిస్తున్నారు. దహెగాంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేజీబీవీ బాలికల విద్యాలయాల్లో చిన్నరాస్పెల్లి, కుంచవెల్లి, కల్వాడ ఆశ్రమోన్నత పాఠశాల, భీబ్రా, ఇట్యాల జిల్లా పరిషత్ పాఠశాలలోని సుమారు 200 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వీరు ఉదయం పరీక్ష సమయానికి ఆయా కేంద్రాలను చేరుకునేందుకు ఆర్టీసీ బస్సులు లేవు. దీంతో ప్రైవేట్ వాహనాల్లోనే రాకపోకలు సాగించాల్సి వస్తోంది. కాగజ్‌నగర్ మండలం అందవెల్లి పెద్దవాగు వద్ద అప్రోచ్ రోడ్డు పనులు గత నెలలో చేపట్టడంతో అప్పటి నుంచి ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో బస్సులు నిలిచి పోయాయి. దీంతో ప్రయాణికులు, ప్రైవేటు వాహనాల్లో కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ పట్టణాలకు రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఉందని చెబుతున్నారు. అధికారులు స్పందించి ఆసిఫాబాద్ డిపో నుంచి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

కొనుగోలు కేంద్రాల ద్వారా రూ. 33 లక్షల ఆదాయం

దుర్గయ్య, ఏపీఎం



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: ఈ సారి వరి కొనుగోలు కేంద్రం ద్వారా మండల సమాఖ్యకు ఎంత ఆదాయం వచ్చింది?

ఏపీఎం: ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రూ.33 లక్షల ఆదాయం వచ్చింది. దీంతో ఇటీవల ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న పథకంలో భాగంగా బస్సును రూ.33 లక్షలతో కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని మండల సమాఖ్య తీర్మానం చేసింది.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎన్ని గ్రూపులు, ఎంత మంది సభ్యులు ఉన్నారు?

ఏపీఎం: మండలంలో 507 గ్రూపులు ఉన్నాయి. అందులో 5,396 మంది సభ్యులు, 24 మండల సమాఖ్యలు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: బ్యాంకు లింకేజీ ద్వారా ఈ సంవత్సరం ఎంత ఇచ్చారు?

ఏపీఎం: రూ.13 కోట్ల లక్ష్యం ఉండగా ఈ సారి రూ.15.20 కోట్ల లింకేజీ రుణాలు అందజేశాం. స్త్రీ నిధి కింద కూడా రూ.2.65 కోట్ల రుణాలు ఇచ్చాం.

ఆంధ్రజ్యోతి: కార్యాలయానికి పక్కా భవనం ఉందా?

ఏపీఎం: మూడు దశాబ్దాల క్రితం కేటాయించిన పాత భవనంలో కొనసాగుతోంది. భవనం పూర్తిగా శిథిలావస్థలో ఉంది. సిబ్బంది బిక్కు బిక్కు మంటూ విధులు నిర్వహి స్తున్నారు. పది సంవత్సరాల క్రితం నిర్మించిన స్త్రీ శక్తి భవనం ఇప్పటి వరకు పనులు పూర్తి కాలేదు. కొత్త భవనం ఎంతో అవసరం ఉంది.

- సిర్పూర్(టి), ఆంధ్రజ్యోతి

శిథిల భవనాలు



- దశాబ్దాల క్రితం నిర్మాణం
- బీటలు వారుతున్న గోడలు
- భయాందోళనలో సిబ్బంది

రెబ్బెన, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పలు మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలు శిథిలావస్థలకు చేరుకున్నాయి. పెచ్చులూడుతూ, గోడలు బీటలు వారుతున్నాయి. శిథిలావస్థకు చేరిన కార్యాలయాల్లో విధులు నిర్వహించాలంటే సిబ్బంది భయాందోళన చెందుతున్నారు. ఏటా వర్షాకాలంలో బీటలు వారిన గోడల మీదుగా, పైకప్పు నుంచి వర్షపు నీరు కార్యాలయాల్లో చేరుతుండడంతో సిబ్బంది విధులకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాల్లోనే ఇప్పటికీ విధులు నిర్వహించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. రెబ్బెన మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. అయినప్పటికీ అధికారులు వాటిని పట్టించుకోక పోవడం లేదు. ఆయా శాఖల సిబ్బంది పని చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు.

పాత భవనం తొలగిస్తేనే..

నిజాం కాలంలోనే నిర్మించిన తహసీల్దార్ కార్యాలయం భవనం శిథిలావస్థకు చేరుకొని ఉంది. ఎప్పుడు కూలిపోతోందో తెలియని పరిస్థితి నెలకొంది. గోడలతో పాటు స్లాబుపైన కూడా చెట్లు పెరిగాయి. ప్రస్తుతం దీని వెనుక భాగంలో కొత్త భవనం నిర్మించారు. సిబ్బంది అక్కడే విధులు నిర్వహిస్తు న్నారు. కానీ కొత్త భవనంలోకి ప్రజలు, సిబ్బంది ఈ పాత భవనం ముందు నుంచే చేరుకోవాలి. ఇక్కడకు నిత్యం వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పని నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. పాత భవనం పూర్తిగా శిథిలమవడంతో భయం.. భయంగానే రాకపోకలు సాగిస్తున్నారు. పాత భవనం తొలగించి చదును చేయిస్తే ఇబ్బందులు ఉండవని చెబుతున్నారు.



ఎప్పుడు కూలుతుందో తెలియదు..

మండల కేంద్రంలోని పశు వైద్యశాల భవనం నిజాం కాలంలో నిర్మించారు. ప్రస్తుతం అది పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని ఎక్కడిక్కడే కప్పు పెచ్చులూడి పడుతున్నాయి. వర్షాకాలంలో స్లాబ్ నుంచి నీరు పడుతుంది. దీంతో మందులు కూడా తడిసి పోతున్నాయి. ఇక్కడ కేవలం రెండు గదులు మాత్రమే ఉండడంతో సిబ్బంది ఇతరులు నిర్వహించడం కూడా కష్ట తరగా మారింది. అధికారులు స్పందించి నూతన భవనాలు వెంటనే నిర్మించాలని సిబ్బంది కోరుతున్నారు.

నిధులు మంజూరైనా..

ఐకేపీ భవన నిర్మాణానికి నిధులు మంజూరైన పనులు ప్రారంచడంలో జాప్యం నెలకొంది. దీంతో మంజూరైన నిధులు కూడా వెనక్కి వెళ్లాయి. సుమారు 30 ఏళ్ల క్రితం రేకులతో భవనం నిర్మించారు. ప్రస్తుతం అది శిథిలావస్థకు చేరుకున్నాయి. తరుచూ మండల సమాఖ్య సమావేశాలు ఈ కార్యాలయంలోనే కొనసాగుతున్నాయి. మళ్లీ కొత్త భవనం నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించారు. కానీ ఇంత వరకు నిధులు మంజూరు కాలేదు. అధికారులు స్పందించి ఐకేపీ కార్యాలయానికి నూతన భవనం నిర్మించాలని మహిళలు, సిబ్బంది కోరుతున్నారు.



ఐకేపీ కార్యాలయం

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం..: కార్తీక్, పశువైద్యాధికారి



పశువైద్యశాల కోసం నూతన భవనం నిర్మించాలని ఉన్నతాధికారులకు నివేదిం చాం. మండల కేంద్రంలోని పశువైద్యశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. అప్పుడప్పుడు పై కప్పు పెచ్చులు ఉపడుతున్నాయి. ప్రస్తుతం ఈ భవనంలో విధులు నిర్వహించడం ఇబ్బందికరంగా మారింది. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.

పోలీసుల పేరిట బంగారం అపహరణ



బండరాళ్లు చూపుతున్న బాధితుడు

సిర్పూర్(టి), మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బుధవారం మహారాష్ట్ర పోలీసులమని చెప్పి బంగారాన్ని దుండగులు అపహరించారు. మండల కేంద్రానికి చెందిన వ్యాపారి తోట తిరుపతి తన పంట చేను నుంచి ఇంటికి వస్తుండగా మార్గ మధ్యలో తాము మహారాష్ట్ర పోలీసులమని ఐడీ కార్డులు చూపెట్టి నిలిపివేశారు. మహారాష్ట్రలో బంగారం దొంగతనం జరిగిందని, నీ మెడలో బంగారు గొలుసు, ఉంగరాలు చూపాలని చెప్పారు. తిరుపతి వద్ద ఉన్న రెండు తులాల గొలుసు, మూడు ఉంగరాలను అడగడంతో అతడు వారికి ఇచ్చారు. అంతలోనే మరో ముగ్గురు ఎదురుగా రావడంతో వారిని సైతం అడిగారు. దీంతో వారు సైతం చూపించారు. అంతలోనే కాగితంలో చుట్టిన వస్తువు ఇచ్చారు. ఇది మీ బంగారమే అని కొద్ది దూరం వెళ్లి చూసుకోవాలని చెప్పి పారిపోయారు. బాధితులు కొంత దూరం వెళ్లి చూడడంతో చిన్న చిన్న రాళ్లు ఉన్నాయి. దీంతో తాము మోసపోయామని గ్రహించి కుటుంబీకులు తెలిపి సిర్పూర్(టి) పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఎస్సై కమలాకర్‌ను వివరణ కోరగా తమకు ఈ విషయం తెలిసిందని చెప్పారు. దీనిపై అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నామని ఎస్సై తెలిపారు. బంగారం విలువ రూ.3.5 లక్షలు ఉంటుందని తెలిపారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

వాంకిడి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఉట్నూరు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు వివిధ రంగాల్లో ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ మహ్మద్‌గౌస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యూటీ పార్లర్, మగ్గం వర్క్, కుట్టు మిషన్, సెల్‌పాయింట్ రిపేరింగ్, హౌజింగ్ వైరింగ్, ఫొటోగ్రఫీ, టు వీలర్ మెకానిక్ కోసం ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పదో తరగతి చదివి ఉండి 18 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు అర్హులని పేర్కొన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతితో పాటు రవాణా చార్జీలు, టూల్ కిట్స్ అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు ఏప్రిల్ 5వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

వాంకిడి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోమటిగూడ గ్రామ సమీపంలో పెళ్లికి వెళ్లి వస్తుండగా మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కోమటిగూడ గ్రామానికి చెందిన కొట్రంగి మహేష్(29) మంగళవారం సమీపంలోని కొత్త దుబ్బగూడ గ్రామంలో బంధువుల పెళ్లికి వెళ్లాడు. రాత్రి మహారాష్ట్రలోని బారి గ్రామానికి చెందిన ముండె మానిక్‌రావు ఆటోలో తిరిగి కోమటిగూడలోని తన ఇంటికి వస్తున్నాడు. గ్రామ సమీపంలోని రహదారిపై మూలమలుపు వద్ద ఉన్న విద్యుత్ స్తంభానికి వేగంగా ఆటో ఢీ కొట్టింది. దీంతో మహేష్ తలకు తీవ్రమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆందోళనకు గురైన మానిక్‌రావు ఎవరికి తెలుపకుండా అక్కడి నుంచి బారి గ్రామానికి వెళ్లి పోయాడు. బుధవారం ఉదయం స్థానికులు అటుగా వెళ్తుండగా రోడ్డు పక్కన మహేష్ పడి ఉండడన్ని గమనించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలంలో ఆటో నంబర్, పలిగిన అద్దాలు పడి ఉండడంతో రోడ్డు ప్రమాదం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. మహారాష్ట్రకు చెందిన మానిక్‌రావును అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మహేష్ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న న్నాడు. మహేష్‌కు భార్య వైష్ణవి, నాలుగేళ్ల కూతురు ఉన్నారు. మహేష్ తండ్రి ఆనంద్‌రావు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

నకిలీ విత్తనాల విక్రయదారు అరెస్ట్

వివరాలు వెల్లడించిన బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్



మాట్లాడుతున్న బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్

మందమర్రి టౌన్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పలు చోట్ల నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న విక్రయదారులను బుధవారం మందమర్రి సర్కిల్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 315 కిలోల నకిలీ విడి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ మందమర్రి పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. సీపీ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఆదేశాల మేరకు పెట్రోలింగ్ నిర్వహించి భైంసాకు చెందిన అబ్దుల్ రజాక్, మందమర్రికి చెందిన కాసిపాక తిరుపతి, బొలిశెట్టి జనార్దన్‌ను అరెస్ట్ చేశామన్నారు. దేవాపూర్‌లోని చింతగూడ గ్రామంలో గల సల్పలవాగు వద్ద విత్తనాలు దాచి ఉంచి అమ్ముతున్నట్లు గుర్తించామన్నారు. సంఘటన స్థలానికి వెళ్లి తనిఖీ చేయగా 315 కిలోల నకిలీ విడి పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరికి ఎవరితో సంబంధాలున్నాయనే విషయంపై ఆరా తీస్తున్నామన్నారు. దేవాపూర్ వ్యవసాయ అధికారితో పంచనామా నిర్వహించామని తెలిపారు. పట్టుబడిన విత్తనాల విలువ 7 లక్షల 87 వేల 500 ఉంటుందని తెలిపారు. సమావేశంలో సీఐ శశిధర్‌రెడ్డి, మందమర్రి ఎస్సై రాజశేఖర్, దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు, వ్యవసాయ అధికారి ప్రభాకర్ పాల్గొన్నారు.

సరిహద్దు గ్రామాల్లో పర్యటించిన ఏఎస్పీ

కెరమెరి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): కెరమెరి మండలంలోని తెలంగాణ- మహారాష్ట్ర గ్రామాలను జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఏఎస్పీ చిత్తరంజన్ బుధవారం సీఐ సత్యనారాయణ, కెరమెరి ఎస్సై విజయ్, సిబ్బందితో కలిసి పర్యటించారు. సరిహద్దులోని లెండిగూడ, బోలాపటార్ గ్రామాలను సందర్శించారు. లెండిగూడ గ్రామంలోని మహిళా సంఘంలోని మహిళలతో మాట్లాడగా ఒక తీర్మానం చేసి తమ గ్రామంలో మద్యం తాగడాన్ని నిషేధించామని అన్నారు. కానీ బోలాపటార్ గ్రామంలోని దుకాణాలలో దేశీదారు అమ్మకం కారణంగా లెండిగూడ గ్రామస్థులు మద్యం తాగడానికి అక్కడికి వెళ్తున్నారని మహిళలు ఏఎస్పీ దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో ఆయన వెంటనే బోలాపటార్‌కు వెళ్లి మూడు దుకాణాలపై దాడులు నిర్వహించారు. 56 దేశీదారు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అంతేకాక ఏఎస్పీ లెండిగూడ విద్యార్థులతో మాట్లాడారు. 40 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్, యువతకు వాలీబాల్ కిట్‌ను అందజేశారు.



బోలాపటార్‌లో తనిఖీ చేస్తున్న ఏఎస్పీ చిత్తరంజన్

పనులు త్వరగా చేపట్టాలి



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, పాల్గొన్న సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా

ఆసిఫాబాద్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): నీతి ఆయోగ్ పథకంలో భాగంగా అస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమంలో జిల్లాలోని తిర్యాణి బ్లాక్‌లో మంజూరైన పనులను త్వరగా చేపట్టాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లాలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో బుధవారం కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లాతో కలిసి వైద్య, విద్య, సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, పశు సంవర్ధక, గిరిజన సంక్షేమ శాఖల అధికారులతో అస్పిరేషనల్ జిల్లా బ్లాక్ కింద మంజూరైన పనులపై సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అస్పిరేషనల్ కార్యక్రమంలో భాగంగా జిల్లాఓని జిల్లా బ్లాక్‌లలో అంబులెన్స్ సర్వీస్ కల్పించేందుకు అవసరమైన పరిపాలన అనుమతులు రూపొందించాలని తెలిపారు. 20 గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో శుద్ధమైన తాగునీరు అందించేందుకు ఆర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేయాలన్నారు. జల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని ఎంపిక చేసి నిర్మాణానికి అనుమతులు పొందాలని తెలిపారు. అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రంను ఆసిఫాబాద్ పట్టణ సమీపంలో ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని గుర్తించాలని సూచించారు. ఆరు మినీ అంగన్‌వాడీ మోడల్ భవన నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని చెప్పారు. ఎంపిక చేసిన ఆరు పాఠశాలల్లో మరమ్మతులు, అదనపు గదుల నిర్మాణాల పనులు చేపట్టాలని తెలిపారు. అస్పిరేషనల్ తిర్యాణి బ్లాక్‌లో భాగంగా తిర్యాణి మండలంలో పాఠశాలలు, రైతు వేదికలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో డిజిటల్ ఇంప్రూవ్‌మెంట్‌లో భాగంగా కంప్యూటర్లు, ప్రింటర్లను సమకూర్చాలన్నారు. 14 మోడల్ అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి స్థలం అవసరమైన పరిపాలన అనుమ తులు పొందాలని తెలిపారు. మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. మండల కేంద్రంలో ఎంపిక చేసిన పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. అభివృద్ధి పనులు చేప ట్టేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని, అస్పిరేషనల్ బ్లాక్‌లో మంజూరైన పనులను చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి కోటయ్యనాయక్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమాధికారి భాస్కర్, పశు సంవర్ధక శాఖ అధికారి సురేష్, ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, వైద్య, ఆరోగ్య శాఖాధికారి సీతారాం తదితరులు పాల్గొన్నారు.



బొగ్గు ఉత్పత్తిలో ముందంజ



మాట్లాడుతున్న జీఎం దేవేందర్

మందమర్రిటౌన్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మందమర్రి ఏరియాలోని కేకే 5 గని బొగ్గు ఉత్పత్తి రక్షణలో ముందుందని మందమర్రి జీఎం దేవేందర్ అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించడంతో ఏరియాలోని గని కార్మికులను , అధికారులను జీఎం బుధవారం అభినందించారు. కార్యక్రమంలో కేకే 1 గ్రూపు ఏజెంటు రాంబాబు, గని ఇన్‌చార్జి మేనేజర్ రమేశ్, అధికారులు పాల్గొన్నారు.

విధులకు గైర్హాజరు కావడం దురదృష్టకరం

శ్రీరాంపూర్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఉపరితల విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు కూడా విధులకు గైర్హాజరు కావడం దురదృష్టకరమని డీజీఎం(పర్సనల్) పి. అరవిందరావు అన్నారు. శ్రీరాంపూర్ ఓసీపీ, జీఎం కార్యాలయం, ఆర్కే-8 డిస్పెన్సరీ, నస్పూర్ డిస్పెన్సరీ, ఎస్ అండ్ పీసీ విభాగాలలో పనిచేస్తూ విధులకు గైర్హాజరవుతున్న వారికి జీఎం కార్యాలయంలో బుధవారం ఫ్యామిలీ కౌన్సెలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, డిప్యూటీ సీఎంఓ రమేష్‌బాబు, డీవైపీఎం రాజేష్, శ్రీరాంపూర్ ఓసీపీ సీనియర్ పీవో శంకర్, పీఓఏ వెంకటస్వామి, సీనియర్ అసిస్టెంట్ ఆకుల అఖిల పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి

మందమర్రిటౌన్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలని కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. ఏరియాలోని కేకే ఓసీపీని బుధవారం ఆయన సందర్శించారు. ఏరియా జీఎం దేవేందర్‌ను ఉత్పత్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని సూచించారు. రక్షణ సూత్రాలను పాటిస్తూ బొగ్గును వెలికి తీయాలన్నారు. రక్షణకు యాజమాన్యం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఎలక్ట్రికల్, మెకానికల్ డిపార్టుమెంట్లు, ఇతర విభాగాలపై సేఫ్టీ అధికారులు సమాలోచనలు చేసుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సింగరేణి సంస్థను ప్రమాదాలు లేని సంస్థగా నిలపాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముందస్తుగానే పని స్థలాలను పర్యవేక్షిం చడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు. చిన్నచిన్న పొరపాట్లు వల్లనే ప్రమాదాలు జరుగుతాయని చెప్పారు. రక్షణకు సంబంధించి అధికారులు కార్మికు లకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం స్థానిక జీఎం కార్యాలయంలో మందమర్రి, బెల్లంపల్లి శ్రీరాంపూ ర్ ఏరియా అధికారులతో సేఫ్టీ రివ్యూ సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. కార్యక్ర మంలో జీఎం దేవేందర్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం రఘు కుమార్, కేకే గ్రూపు ఏజెంటు రాంబాబు, ఎస్‌వోటూ జీఎం విజయ్‌ప్రసాద్, ఏరియా సేఫ్టీ అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



కేకే ఓసీపీని పరిశీలిస్తున్న సేఫ్టీ జీఎం శ్రీనివాస్

సీహెచ్‌పీ కార్మికులకు మజ్జిగ అందజేయాలి

మందమర్రిటౌన్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మందమర్రి ఏరియాలోని సీహెచ్‌పీలోని కార్మికులకు ఎండను దృష్టిని ఉంచుకుని మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయాలని సీఐటీయూ బ్రాంచ్ కార్యదర్శి వెంకటస్వామి, అల్లి రాజేందర్‌లు అన్నారు. బుధవారం సీహెచ్‌పీ అధికారికి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ ఆయా గనులు, ఓసీపీల నుం చి బొగ్గును లారీల్లో తీసుకువచ్చి సీహెచ్‌పీలో అన్‌లోడ్ చేస్తుండడంతో దుమ్ము అధికంగా వస్తుందని, దీని ద్వారా కార్మికులకు వ్యాధులు సోకే ప్రమాదం ఉందని తెలిపారు. వేసవిలో సీహెచ్‌పీ చుట్టూ వాటర్ కొట్టించడంతో పాటు డస్ట్ మాస్కులు ఇవ్వాలన్నారు. మజ్జిగ ప్యాకెట్లు అందించాలని కోరారు. క్యాడర్ స్కీంను కూడా సవరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పిట్ సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై స్పందించాలి

కాసిపేట, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): కార్మికుల సమస్యలు అధికారుల దృష్టికి వచ్చినప్పుడు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ కేంద్ర కమిటీ కార్యదర్శి ఎండీ అక్బర్ అలీ అన్నారు. బుధవారం కాసిపేట 1వ గనిలో పర్యటించి కార్మికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో కార్మికులు ఎండ తీవ్రతకు తీవ్ర అవస్థలు పడుతున్నారని, కావున కార్మికులకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ పంపిణీ చేయాలని కోరారు. కాసిపేట గనిపై బ్యాంకు షెడ్లు, లైన్‌లు, రెస్టుహాల్స్ సరిపడ సేఫ్టీ మెటీరియల్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలో కార్మికులు అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. అనంతరం కేకే గ్రూపు ఏజెంటు రాంబాబు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ భూ శంకరయ్య, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, కాసిపేట గని పిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ, నాయకులు నాగేశ్వర్‌రావు, రాజేందర్, సురేష్, లింగయ్య, రవీందర్, అనిల్, సంపత్, రఘురాం , శంకర్‌రావు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఏఐటీయూసీ నాయకులు

నేడు పీఎఫ్ అవగాహన శిబిరం

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగుల భవిష్యత నిధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం అవగాహన శిబిరం, ఔట్ రిచ్ కార్యక్రమం నిర్వహిస్తామని సహాయ పీఎఫ్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.45 గంటల వరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సమావేశం ఉంటుందని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కార వేదిక, సమాచార మార్పిడి నెట్‌వర్క్‌గా ఔట్‌రీచ్ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బోరు పనులు ప్రారంభం

చెన్నూరు, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎర్రగుంటపల్లి ఎస్సీ కాలనీలో బుధవారం బోరు పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈజీఎస్ నిధులు రూ. 5 లక్షలతో , సోమనపల్లిలో రూ. 9 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మినీ జాబ్ మేళా

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాలలోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 28న ఉదయం 10.30 గంటల నుంచి మినీ జాబ్ మేళా నిర్వహిస్తామని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం 8247656356, 9110368501లో సంప్రదించాలన్నా రు.

రాయితీపై వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు

దండేపల్లి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 2024-25 సంవత్సరానికి గాను రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద 50శాతం రాయితీపై వివిధ వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి గొర్ల అంజిత్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల డివిజన్ పరిధిలోని మహిళ రైతులకు 14 రకాల వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి గల మహిళ రైతులు దరఖాస్తుతో పాటు ఫొటో, పట్టా పాస్‌బుక్, డీడీ ఆధార్‌కార్డు బ్యాంక్ పాసుబుక్‌ల జిరాక్స్ కాపీలతో ఏఈవోకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

జీవితమే ఓ రంగస్థలం

- ఆదరణ కోల్పోతున్న నాటక రంగం
- ఒకప్పుడు నాటకాలతో ప్రజలను చైతన్య పరిచిన కళాకారులు
- టీవీలు, సినిమాల యుగంలో ప్రోత్సాహం కరువు
- నేడు ప్రపంచ నాటక దినోత్సవం


నాటక ప్రదర్శన

నస్పూర్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): టీవీలు, సినిమాలు లేని కాలంలో సామాజిక చైతన్యానికి, ప్రజల మానసికోల్లానికి కారణమైన నాటక రంగం క్రమేణా ఆదరణ కోల్పోతోంది. తమ అద్భుతమైన నటనా కౌశలంతో, సామాజిక ఇతివృత్తంగల నాటకాలతో జనాలను మైమరిపించమే కాదు, చైతన్యపరిచారు. కాలక్రమేణా ప్రభుత్వ ప్రోత్సహకాలు లేక జిల్లాలో నాటక రంగం కనుమరుగైయ్యే పరిస్థితి వచ్చింది. కళాకారుల సాధన, ప్రదర్శన కోసం ఆడిటోరియం నిర్మాణం చేయాలన్న ప్రతిపాదనలు అక్కడే మగ్గిపోతున్నాయి. అప్పట్లో గ్రామీణ సమస్యలపై, వినాయక చవితి ఉత్సవాలు, గ్రామాల్లో జరిగే ఇతర ఉత్సవాల సందర్భంగా నాటకాలను ప్రదర్శించి జనాదరణ చూరగొన్నారు. సురభి కళాకారులు, చిందు కళాకారులు, పాండవ కళాకారులు, రామాయణ, మహాభారతలపై నాటకాలు నిర్వహించేవారు.

కాలానుగుణంగా టీవీల రంగ ప్రవేశంతో తర్వాత నాటక రంగానికి, నటులకు ఆదరణ తగ్గిపోయింది. గ్రామీణ ప్రాంతాల్లో పౌరాణిక నాటకాలపై ఆదరణ కలిగి ఉంది. తెలంగాణ కళారూపాలను కాపాడుకు నేందుకు ప్రభుత్వాలు కూడా ప్రోత్సహించి ముందుకు నడిపించాలని కళాకారులు కోరుతున్నారు. ఈ నెల 27న ప్రపంచ నాటక దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

ఇదీ నేపథ్యం...

ప్రపంచవ్యాప్తంగా నాటక రంగానికి ఒకప్పుడు ఎంతో ఆదరణ ఉండేది. ప్రారంభంలో రంగస్థల నటులే చలనచిత్ర నటులుగా స్థిరపడ్డారు. 1960లో పారిస్‌లో జరిగిన రంగస్థల సమాఖ్య కార్యక్రమంలో తీర్మాణం చేసి మార్చి 27న ప్రపంచ నాటక దినోత్సవంగా ప్రకటించింది. అప్పటి నుంచి ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

ఇలా చేస్తే....

టీవీలు, సినిమాల కారణంగా నాటక రంగం దాదాపు కనుమరుగైయ్యే స్థితికి వచ్చింది. అందుకు ధీటుగా రంగస్థల కళలను నిలపాలంటే సరికొత్త హంగులను సమకూర్చుకోవాల్సిన అవసరం ఉంది. కళలను, సంస్కృతీసంప్రదాయాలను పరిరక్షిస్తామని అధికార పగ్గాలు చేపట్టిన పాలకులు ఆ తర్వాత మరిచిపోతున్నారు. పాఠ్యపుస్తకాల్లో కళల గురించి, సామాజిక చైతన్యంతో వాటి పాత్ర గురించి పరిచయం చేయాల్సిన అవసరం ఉంది. పాఠశాల దశలోనే నటనా సామర్థ్యం ఉన్న వారిని గుర్తించి, నటులుగా ప్రోత్సహించాలని కళాకారులు డిమాండ్ చేస్తున్నారు. విద్యాసంస్థల వార్షికోత్సవాలు, యువజనోత్సవాల సందర్భంగా నృత్యాలు, పాటలతోనే సరిపెడు తున్నారు. ఇందులోనే నాటకాలకు సైతం చోటు కల్పిస్తే కళను ప్రోత్సహించినట్లు అవుతుందని భావిస్తున్నారు. కళలకు పుట్టినిల్లు అయిన జిల్లాలో ఇప్పటికే చాలామంది కళాకారులు టీవీ షోల్లో, సీరియల్స్‌లో ప్రతిభ కనబరుస్తున్నారు.


నాటక రంగ కళాకారులు

కళాకారులను ప్రోత్సహించాలి:

వేముల సత్యనారాయణ, నటుడు,
తెలంగాణ నాటక కళా పరిషత్ ప్రధాన కార్యదర్శి



జిల్లాలో రంగస్థల కళాకారులకు కొదవ లేదు. కానీ ప్రోత్సాహం, ఆదరణ కరువైంది. సరైన వేదికలు లేకపోవడం మూలంగా సాధన చేయలేకపోతున్నారు. చాలా మంది కళాకారులు టీవీ షాల్లో ప్రదర్శనలు ఇచ్చి రాణిస్తున్నారు. నాటక రంగానికి తిరిగి పూర్వ వైభవం వస్తే బాగుంటుంది. పాఠశాలల్లో క్రీడలను ప్రోత్సహించినట్లుగా నాటకం అంశాన్ని సైతం జోడిస్తే మరింత మంది కళాకారులు తయారవుతారు.

నాటక రంగాన్ని కాపాడాలి: దమ్మాల శ్రీనివాస్, నటుడు



ఒకప్పుడు వివిధ సామాజిక సమస్యలు, రోడ్ల భద్రతపై, ప్రభుత్వ పథకాలపై, బొగ్గు గనుల రక్షణపై నాటకాల ద్వారా కార్మికులను, ప్రజలకు అవగాహన కల్పించాం. ప్రోత్సహం లేకపోవడం, అదరణ లేక ప్రస్తుతం నాటకాల ప్రదర్శనలు లేకుండా పోయాయి. టీవీ రంగం అభివృద్ధి చెందడంతో చాలా మంది కళాకారులకు ఆ వేదిక ద్వారా అవకాశాలు లభిస్తున్నాయి. నాటకాలు సామాజిక చైతన్యానికి కారణాలు. వాటిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నది. నాటక రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

జైపూర్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి మార్క్ గ్లాడ్‌సన్, తహసీల్దార్ వనజారెడ్డి, ఎస్ఐ శ్రీధర్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. పెర్టిలైజర్ షాపుల్లో విత్తనాలు, పురుగుల మందుల గడువు తేదీలను, రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణదారులు నాణ్యమైన ప్రభుత్వ అనుమతి ఉన్న విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని, విక్రయించిన వాటికి రశీదులు అందించాలని సూచించారు.

లక్షెట్టిపేట: పట్టణంలోని ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణాలను రెవెన్యూ, పోలీస్, వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నకిలీ విత్తనాలను అరికట్టేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. దుకాణదారులు రైతులకు నకిలీ విత్తనాలు అంటగడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణాల్లో పలు రికార్డులను అధికారులు పరిశీలించారు. తనిఖీల్లో తహసీల్దార్ దిలీప్‌కుమార్, సీఐ నరేందర్, ఏవో శ్రీకాంత్ ఉన్నారు.


జైపూర్‌లో తనిఖీలు చేస్తున్న అధికారులు

మహిళలకు చేయూత

మందమర్రి టౌన్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో కార్మిక, కార్మికేతర కుటుంబాల మహిళలకు సేవా సమితి చేయూతను అందిస్తోందని సేవా సమితి అధ్యక్షురాలు స్వరూపరాణిదేవేందర్ తెలిపారు. బుధవారం స్థానిక సింగరేణి పాఠశాల ఆవరణలో సేవా సెంటర్‌లో టైలరింగ్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ సెంటర్లను సందర్శించారు. కార్యక్రమంలో క్లబ్ మెంబర్లు కవిత, మణి, శిక్షకురాలు తదితరులు పాల్గొన్నారు.

కూతురుతో అసభ్యంగా ప్రవర్తించిన తండ్రి

మందమర్రి టౌన్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని యాపల్ ఏరియాకు చెందిన ఓ ఆటోడ్రైవర్ ఎనిమిదో తరగతి చదువుతున్న తన కూతురుతో అసభ్యంగా ప్రవర్తించినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు తన కూతురిని చాలా కాలంగా లైంగికంగా వేధిస్తున్నాడు. మంగళవారం రాత్రి మద్యం మత్తులో అసభ్యంగా ప్రవర్తించి బాలిక దుస్తులను చింపివేశాడు. అడ్డుకోవడానికి వెళ్లిన తన భార్యపై కర్రతో దాడి చేశాడు. భర్తను అడ్డుకున్న భార్య బుధవారం ఉదయం పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధిత బాలికను భరోసా సెంటర్‌కు తరలించామని ఎస్సై తెలిపారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

వేమనపల్లి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఎండాకాలం దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని, నీటి సరఫరా సక్రమంగా చేపట్టాలని ఎంపీడీవో కుమారస్వామి సూచించారు. బుధవారం వేమనపల్లి ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి సరఫరా సక్రమంగా చేపట్టాలని, ప్రతి రోజు గ్రామాల్లో పారిశుధ్య పనులను చేయాలని సూచించారు. ఉపాధి హామీలో జరుగుతున్న మెటీరియల్ పనులను పూర్తిచేసి చెల్లింపులకు సిద్ధం చేయాలన్నారు.

అన్ని గ్రామాల్లో కూలీలకు పనులను కల్పించాలని ఆదేశించారు. పనిస్థలాల వద్ద నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. అలాగే నర్సరీ ల్లోని మొక్కలను సంరక్షించాలని పేర్కొన్నారు. సమావేశంలో ఏపీవో సత్య ప్రసాద్, ఈసీ మధుకర్, పంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

వందశాతం అక్షరాస్యత కోసం సహకరించాలి

కాసిపేట, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలో వందశాతం అక్షరాస్యత సాధించేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని వయోజన విద్యా జిల్లా అధికారి పురుషోత్తం నాయక్ అన్నారు. బుధవారం రొట్టెపల్లిలో పర్యటించి చదువు ఆవశ్యకతను ప్రజలకు, మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరు చదువుకోవాలని, అప్పుడే విజ్ఞానం పెరుగుతుందన్నారు. ప్రతి మహిళ చదువుకుంటే కుటుంబం ఆర్థికం గా అభివృద్ధి చెందుతుందన్నారు. మండలంలో వంద శాతం అక్షరాస్యత సాధించేందుకు అందరు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి సౌందర్య, స్థానిక నాయకులు రాజు, లావణ్య, అక్షిత, లక్ష్మీ, సుజాత పాల్గొన్నారు.

- పిల్లలు నిరక్షరాస్యులైన తల్లిదండ్రులకు అక్షరజ్ఞానం నేర్పించాలని వయోజన విద్యా జిల్లా అధికారి పురుషోత్తం నాయక్ అన్నారు. బుధవారం ముత్యంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు చదువుకోకుంటే వారికి చదువు చెప్పాలన్నారు. ఎంఈవో వెంకటస్వామి విద్యార్థులకు తల్లిదండ్రులకు అందజేయాలని స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఆర్‌పీ బండ శాంకరి, అచ్యుత్‌రావు, సుమన్, ఉపాధ్యాయులు కృష్ణ గోపాల్, జ్యోతి, తిరుపతి, మాదవీలత తదితరులు పాల్గొన్నారు.

హెల్త్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకోండి

శ్రీరాంపూర్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): రిటైర్డ్, అన్‌ఫిట్, మరణించిన, ఉద్యోగుల కుటుంబ సభ్యులు హెల్త్ కార్డుల కోసం ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని డీజీఎం(పర్సనల్) పి అరవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగి ఉండి, ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు 60 వేల రూపాయల ఉద్యోగి వాటా కింద చెల్లించి మెడికల్ కార్డులు పొందాలని సూచించారు. సంబంధిత గనులు, విభాగాల్లో సంప్రదించాలని ఆయన కోరారు.

రామాలయ నిర్మాణానికి విరాళం

దండేపల్లి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్గనూర్‌లో రామాలయ నిర్మాణానికి ఆదే గ్రామానికి చెందిన బీజేపీ మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య రూ. 10,116 విరాళాన్ని బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

జన్నారం, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కలమడుగు ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన విద్యార్థులకు కళ్లద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే జిల్లా సహాయ అధికారి గౌరి శంకర్, హెచ్ఎం రాజమౌళి, ఉపాధ్యాయులు రమేష్, రాజేందర్, తిరుపతి, కవిత, సాగర్ పాల్గొన్నారు.



రైతుబజార్@డంపింగ్‌యార్డు

- మధ్యలోనే నిలిచిన రైతు బజార్ నిర్మాణ పనులు - డంపింగ్‌యార్డుగా మార్చిన మున్సిపల్ అధికారులు - ఇబ్బందులు పడుతున్న ప్రజలు

బెల్లంపల్లి, మార్చి 26(ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన పంటలను దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రజలకు విక్రయించేందుకు నిర్మించిన రైతుబజార్ డంపింగ్‌యార్డుగా మారింది. గత ప్రభుత్వ హయాంలో రైతుబజార్ ఏర్పాటు కోసం రెండు కోట్ల అంచనాతో నిర్మాణ పనులు ప్రారంభించారు. చుట్టూ ప్రహరి, ప్రధాన ద్వారం నిర్మించిన తరువాత ఎన్నికలు రావడంతో పనులు మధ్యలోనే నిలిచాయి. ప్రస్తుతం రైతు బజార్ స్థలాన్ని మున్సిపల్ అధికారులు డంపింగ్ యార్డుగా మార్చడంతో స్థానికులు, పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రైతుబజార్ నిర్మాణ పనులు పూర్తిగా చేపట్టి రైతులకు, కూరగాయల వ్యా పారులకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.

రైతు బజార్ పూర్తయ్యేనా...?

గత ప్రభుత్వ హయాంలో పాత మున్సిపల్ కార్యాలయం పక్కన రెండు కోట్ల అంచనాతో మొదలు పెట్టిన రైతు బజార్ నిర్మాణ పనులు ప్రారంభించారు. 30లక్షల వ్యయంతో ప్రహరి, ప్రధాన ద్వారం నిర్మాణ పనులను పూర్తి చేశారు. మిగితా నిర్మాణ పనులు చేపట్టాల్సిన ఉండగా మధ్యలోనే అసంపూర్తిగా నిలిచిపోయింది. అదేవిధంగా రైతు బజార్‌లో కూరగాయలు విక్రయించేందుకు ఏడు రేకుల షెడ్డులను నిర్మించాల్సి ఉండగా మధ్యలోనే పనులు నిలిచిపోయాయి. దీంతో రైతు బజార్ నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో కూరగాయలు విక్రయించే రైతులు, వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమీకృత కూరగాయల మార్కెట్ భవన్‌లో కేవలం 108 స్టాళ్ల ఏర్పాటు చేసి 108 మంది కూరగాయల వ్యాపారస్తులకు కేటాయించా రు. ఇంకా ఎంతో మంది వ్యాపారస్తులకు స్టాళ్ల లేకపోవడంతో వారు రహదారుల పక్కన సమీకృత కూరగాయల భవనం ముందు విక్రయిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. రైతుబజార్ నిర్మాణ పనులు చేపట్టి రైతులకు కేటాయించాలని వ్యాపారస్తులు కోరుతున్నారు.



డంపింగ్ యార్డుగా ఉపయోగిస్తున్న రైతు బజార్, చెత్త డంప్ చేస్తున్న మున్సిపల్ ఆటో

రైతు బజార్ స్థలంలో చెత్త డంపింగ్..

అసంపూర్తిగా పూర్తిగా నిలిచిపోయిన రైతు బజార్ స్థలంలో మున్సిపల్ అధికారులు ప్రతీరోజు చెత్త వేస్తుండడంతో డంపింగ్ యార్డుగా మారింది. పట్టణంలోని ప్రధాన రహదారిపక్కన రైతు బజార్ స్థలంలో చెత్త పోస్తుండడంతో ప్రజలు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెత్త నుంచి దుర్వాసన వెదజల్లుతుండడంతో స్థానికులు మున్సిపల్ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రానున్న వర్షాకాలంలో డంపింగ్ యార్డుతో అనారోగ్యాలబారిన పడుతామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన రైతుబజార్ నిర్మాణ పనులు పూర్తిచేస్తే ఎంతో మంది రైతులకు ఉపయోగకరంగా మారనుంది.

రైతులకు అందుబాటులోకి తేవాలి

మణిరాం సింగ్, బెల్లంపల్లి



అసంపూర్తిగా నిలిచిపోయిన రైతు బజార్‌ను ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు నిర్మాణం పనులు పూర్తిచేయాలి. కూరగాయల వ్యాపారస్తులు రైతు బజార్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. రైతు బజార్‌ను అందుబాటులోకి తీసుకొస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుంది.

అమాత్య యోగం ఎవరికో?

(5వ పేజీ తరువాయి)

వర్గానికి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించినట్లు తెలిసింది. ఇదే జరిగితే ఎస్సీ సామాజిక వర్గంలో మాల కుల స్తుడైన గడ్డం వివేక్‌కు మంత్రి విస్తరణలో అవకాశం లభిస్తుందనే ప్రచారం జరుగుతోంది. గడ్డం వివేక్ 2023లో చెన్నూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మె ల్యేగా గెలుపొందారు. వివేక్ సోదరుడైన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సైతం మంత్రివర్గ విస్తరణపై ఆశలు పెట్టుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి ఆయన ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలతో భేటి అయిన సందర్భాలు ఉన్నాయి. ఎస్సీకోట కింద అవకాశం ఇస్తే తనను పరిగణలోకి తీసుకోవాలని వినోద్ పట్టు బడుతున్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో మంత్రి పదవిని అలంకరించిన వినోద్ కూడా ప్రస్తుతం మంత్రి పదవి రేసులో ఉన్నారు. అలాగే ఖానాపూర్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన వెడ్మ బొజ్జు కూడా గిరి జన కోటాలో తనకు పదవి వరిస్తుందనే ఆశతో ఉన్నారు. విస్తరణకు మార్గం సుగమమం అయిందనే ప్రచారం మేరకు జిల్లాలో ఎక్కడ విన్నా మంత్రి పదవిపైనే చర్చ జరుగుతుండడం గమనార్హం.

భద్రత కల్పించాలని పోలీసులను ఆశ్రయించిన అఘోరి


పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న అఘోరి

నెన్నెల, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): తనకు భద్రత కల్పించాలని మహిళా అఘోరి మంగళవారం రాత్రి నెన్నెల పోలీసులను ఆశ్రయించింది. అంధ్రప్రదేశ్‌లోని మంగళగిరికి చెందిన శ్రీవర్షిణి అనే యువతితో కలిసి నెన్నెల పోలీస్ స్టేషన్‌కు వచ్చిన అఘోరి కొందరు వ్యక్తులతో తమకు ప్రాణహాని ఉన్నదని ఫిర్యాదు చేసింది. కాగా బీటెక్ చదువుతున్న తమ కూతరు శ్రీవర్షిణిని అఘోరి మాయమాటలు చెప్పి వెంట తిప్పుకుంటుందని, తమ కూతురిని తమకు అప్పగించాలని మంగళగిరిలో యువతి తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినట్టు సమాచారం. తన ఇష్టప్రకారమే తాను అఘోరి వెంట వచ్చానని శ్రీవర్షిణి పోలీసులకు తెలిపింది. అఘోరికి మద్యం, సిగరేటు లాంటి చెడు అలవాట్లు ఉన్నాయని శ్రీవర్షిణి కుటుంబసభ్యులు అఘోరిపై చేస్తున్న ఆరోపణలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. తన స్వగ్రామం నెన్నెల మండలం కుశ్నపల్లిలో కొంతసేపు తల్లిదండ్రులతో గడిపిన అఘోరి అనంతరం మంగళవారం రాత్రి శ్రీవర్షిణితో కలిసి కారులో ఎటో వెళ్లిపోయింది.

పాస్టర్ మృతిపై విచారణ చేపట్టాలి

లక్షెట్టిపేట, మార్చి 25(ఆంధ్రజ్యోతి): పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీఐడీతో విచారణ చేపట్టాలని లక్షెట్టిపేట మండల పాస్టర్లు డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలోని ఐబీలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాస్టర్లు మాట్లాడారు. పాస్టర్ ప్రవీణ్ మృతిపై అనుమానాలు ఉన్నాయని ఆయనది యాక్సిడెంట్ కాదని వెంటనే పోలీస్ శాఖ సీఐడీతో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. క్రైస్తవులపై దాడులు చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో అధ్యక్షుడు పాస్టర్ స్వామిదాసు, ఉపాధ్యక్షుడు ఫాస్టర్ ఏసన్న, పాస్టర్లు తిమోతీ, సల్మాన్, శాలెం, రాజు, సతీష్ డానియల్, శ్యాముయల్, ఏకే రాజు, ప్రవీణ్, వరప్రసాద్, ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

జన్నారం, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): జన్నారంలోని ఏఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో బుధవారం ఇషికా కన్సల్టేషన్ కంపెనీ వారు డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు జాబ్‌మేళా నిర్వహించారు. ఇందులో 30 మంది విద్యార్థులు వివిధ కంపెనీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు ప్రిన్సిపల్ ముత్యం సతీష్ శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే రోజుల్లో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘు, వనిత, రాజశేఖర్ , అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌ను విధుల నుంచి తొలగించాలి

మంచిర్యాలక్రైం, మార్చి 26(ఆంధ్రజ్యోతి): విద్యార్థినులతోతో అసభ్యంగా ప్రవర్తించిన ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌ను శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని ఐక్య విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో అసభ్యకరంగా ప్రవర్తించిన నైతం శ్రీనివాస్‌పై పోక్సో కేసు నమోదు చేసి వారం గడుస్తున్నప్పటికీ అతన్ని అదుపులోకి తీసుకోకపోవడం విచారకరమన్నారు. వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐక్యవిద్యార్థి సంఘం నాయకులు పురేళ్ల నితీష్, చిప్పకుర్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

చలువ పందిరి ఏర్పాటు

భీమారం, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బస్టాప్ వద్ద ప్రయాణీలు ఎండలో బస్సులు, ఆటోల కోసం ఎదురు చూస్తూ ఇబ్బందులు పడుతుండగా ఎంపీడీవో మధుసూదన్, పంచాయతీ కార్యదర్శి తుంగపిండి కృష్ణ బుధవారం గ్రీన్ మ్యాట్‌తో చలువ పందిరి వేయించారు. తాగునీటి కోసం చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందున భీమారం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై వాహనాలు, బస్సులు ఆగే చోటా ఎలాంటి నీడ లేకపోవడంతో ప్రయాణికులు ఎండలో బస్సులు, ఆటోల కోసం ఎదురు చూస్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీన్ని గ్రహించి చలువ పందిరి ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో సతీష్‌రెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

బెల్లంపల్లి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మల్లయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నయీంభాయి, మాజీ కో ఆప్షన్ మెంబర్ నిజామొద్దీన్, నాయకులు బండి రాము, ఖాజాపాషా, ఎండీ జావీద్, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక


పల్లెం రాజలింగును అభినందిస్తున్న బ్యాడ్మింటన్ సంఘం నాయకులు

గర్మిళ్ల, మార్చి26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మందమర్రికి చెందిన పల్లెం రాజలింగు అంతర్జాతీయ మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యాడని మంచిర్యాల బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుల్లూరి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల గోవాలో జరిగిన 47 యోనెక్స్ సన్‌రైజ్ ఆల్‌ఇండియా మాస్టర్స్ బాడ్మింటన్ చాంపియన్ షిప్ పోటీల్లో పల్లెం రాజలింగు పాల్గొని రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించడన్నారు. 75 సంవత్సరాల విభాగంలో సింగిల్స్ మరియు డబుల్స్‌లో వరంగల్ క్రీడాకారుడు నర్సయ్యతో కలిసి పాల్గొని బ్రాంజ్ మెడల్స్ సాధించి అంతర్జాతీయ మాస్టర్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాజలింగ్‌ను మంచిర్యాల జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల ముకేశ్‌గౌడ్, జాయింట్ సెక్రటరీ రమేశ్ రెడ్డి, అడ్వయిజన్ బి. క్రిష్ణ, సీనియర్ క్రీడాకారుడు మురళి అభినందించారు.




రంజాన్ వేళలు

ఇఫ్తార్: 6:25 (గురువారం సాయంత్రం)
సహర్: 4:57 (శుక్రవారం ఉదయం)

జీవితమే ఓ రంగస్థలం

- ఆదరణ కోల్పోతున్న నాటక రంగం
- టీవీలు, సినిమాల యుగంలో ప్రోత్సాహం కరువు
- నేడు ప్రపంచ నాటక దినోత్సవం

7



అమాత్య యోగం ఎవరికో..?

- మంత్రివర్గ విస్తరణకు ప్రభుత్వం సన్నాహాలు
- పదవిపై జిల్లాలోని ముగ్గురు ఎమ్మెల్యేల ఆశలు
- తెరపైకి ప్రేంసాగర్‌రావు, వివేక్ పేర్లు

మంచిర్యాల, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణకు సన్నాహాలు జరుగుతుండడంతో పదవి ఎవరిని వరిస్తోందన్న ఉత్కంఠ నెలకొంది. కొద్దినెలలుగా రేపుమాపంటూ ఊరిస్తున్న మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారు అయినట్టు సమాచారం. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మంత్రివర్గ విస్తరణ ఉంటుందంటూ జోరుగా ప్రచారం సాగుతోంది. మూడురోజులుగా ఢిల్లీలో మంత్రివర్గ కూర్పుపై జరిగిన కాంగ్రెస్ అగ్రనేతల భేటీలో ఎట్టకేలకు ముహూర్తం ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆరుగురికి చోటు లభిస్తుందన్న ప్రచారం జరుగుతోంది. అందులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఒకరికి మంత్రి పదవి తథ్యం అనే ప్రచారం కూడా ఉంది. ఈ విషయమై కాంగ్రెస్ హైకమాండ్ సూచన ప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మంచిర్యాల జిల్లా నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నుంచి గెలుపొందినప్పటికీ సామాజిక సమీకరణలతో పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యం ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. మంత్రి పదవి రేసులో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేకానంద, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌లు ఉన్నారు. వీరంతా పదవికోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఏడాదికాలంగా ముగ్గురు ఎమ్మెల్యేలు ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దల మద్దతు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

● ఢిల్లీ పెద్దలతో భేటీలు..

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంత్రి పదవిపై ఎమ్మెల్యేలు ఆశలు పెట్టుకున్నారు. మంచిర్యాల జిల్లా నుంచి ప్రేంసాగర్‌రావు, వివేక్, వినోద్‌లు అమాత్య పదవి కోసం పోటీ పడుతున్నారు. వీరిలో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు దాదాపు 14సంవత్సరాలుగా పార్టీని నడిపిస్తూ, ఉమ్మడి జిల్లాలోనే కాంగ్రెస్‌కు జీవం పోసిన నేతగా గుర్తింపు పొందారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అట్టడుగుస్థాయికి చేరినప్పటికీ ఉమ్మడి జిల్లాలో పార్టీ సజీవంగా ఉందంటే అది ప్రేంసాగర్‌రావు కృషి వల్లనే అనే భావన ప్రతీ ఒక్కరిలోనూ ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 60వేల పై చిలుకు భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు అత్యంత సన్నిహితుడుగా పేరున్న ప్రేంసాగర్‌రావుకు మంత్రివర్గ విస్తరణలో తప్పనిసరిగా బెర్త్ లభిస్తుందనే ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతానికి నలుగురికి మంత్రి పదవులు ఇవ్వాల్సి వస్తే రెండు రెడ్డి సామాజికవర్గానికి, ఒకటి వెనుకబడ్డ కులస్తులకు, మరొకటి ఎస్సీ సామాజిక... మిగతా 7లో

పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి



ఎంపీడీవోకు ఫిర్యాదు చేస్తున్న బాధితుడు సతీష్

కోటపల్లి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సర్వాయిపేట పంచాయతీ కార్యదర్శి తనను డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామానికి చెందిన భుక్యసతీష్ అనేవ్యక్తి బుధవారం ఎంపీడీవో లక్ష్మయ్య, ఎంపీవో అక్తర్ మొహియొద్దీన్‌కు ఫిర్యాదు చేశాడు. తనకు షూరిటీ పేపర్లు కావాల్సి ఉండగా మూడు, నాలుగు రోజులుగా ఇబ్బంది పెడుతూ రెండువేల రూపాయలు డిమాండ్ చేశాడని తన దగ్గర అంత డబ్బు లేదంటే పనికాదని చెబుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. విచారణ చేసి తనకు న్యాయం చేయాలని సతీష్ ఫిర్యాదులో కోరాడు.

వడ్డీ రాయితీని వినియోగించుకోవాలి

మంచిర్యాలక్రైం, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఆస్తిపన్నుపై వన్‌టైం సెటిల్‌మెంట్ కాలాన్ని పొడిగించామని మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ శివాజి ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు రాష్ట్రంలోని అన్నిపట్టణ స్థానిక సంస్థల్లో వన్‌టైం సెటిల్‌మెంట్ కింద ఆస్తిపన్ను చెల్లించి వడ్డీ బకాయిల్లో 90శాతం రాయితీని వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ సూచించారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కోటపల్లి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ కేబీ ఉట్నూరు ఆధ్వర్యంలో ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ మహ్మద్ గౌస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యూటీ పార్లర్, మగ్గం వర్కు, కుట్టు మిషన్, సెల్‌ఫోన్ రిపేరింగ్, హౌజ్‌వైరింగ్, ఫోటోగ్రఫీ, టూ వీలర్ మెకానిక్‌లలో శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజనం, బస్సు చార్జీలు, రెండు జతల యూనిఫాంలు, టూల్‌కిట్స్ అందిస్తామని తెలిపారు. 18నుంచి 45సంవత్సరాల లోపు వయస్సున్న వారు 10వ తరగతి పాసైనవారు అర్హులన్నారు. ఆధార్‌కార్డు, తెల్లరేషన్‌కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం, నాలుగు ఫొటోలతో ఏప్రిల్ 5లోగా ఉట్నూరులోని కేబీ కాంప్లెక్స్‌లోని సంస్థ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఉచిత శిక్షణను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం 9949412159, 8985633226, 9441530494లో సంప్రదించాలని సూచించారు.

'రాజీవ్ యువవికాసం' గడువును పొడిగించాలి



మాట్లాడుతున్న ఎంసీపీఐయు నాయకులు

బెల్లంపల్లి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్‌యువ వికాసం పథకం దరఖాస్తు తేదీని పొడిగించాలని ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేశ్ కోరారు. బుధవారం పట్టణంలోని ఎంసీపీఐయూ కార్యాలయంలో వారు మాట్లాడుతూ రేషన్‌కార్డుతో సంబంధం లేకుండా రాజీవ్ యువ వికాసం స్కీంను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో కుల, ఆదాయ సర్టిఫికేట్ల కోసం దరఖాస్తు చేసుకుంటే సర్వర్ సమస్యలు తలెత్తడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అర్హులందరికీ రాజకీయ నాయకులతో సంబంధం లేకుండా సంబంధిత అధికారులే గుర్తించాలని పేర్కొన్నారు.

డంపింగ్‌యార్డు వెంటనే ఎత్తివేయాలి



మాట్లాడుతున్న నాయకులు

బెల్లంపల్లి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): రైతు బజార్ స్థలాన్ని మున్సిపల్ అధికారులు డంపింగ్ యార్డుగా వినియోగించడం సరైందికాదని, వెంటనే డంపింగ్‌యార్డు ఎత్తివేయాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణిరాంసింగ్ డిమాండ్ చేశారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో నడిబొడ్డున స్థలాన్ని డంపింగ్‌యార్డుగా ఉపయోగించడం సరైందికాదన్నారు. డంపింగ్‌యార్డుతో ప్రజలు, వాహనదారులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. డంపింగ్ యార్డును తొలగించకుంటే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చాంద్‌పాషా, పోచమల్లు, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఇన్సెంటివ్ ఇవ్వకపోవడం సరికాదు



కార్మికులతో మాట్లాడుతున్న బాజీసైదా

శ్రీరాంపూర్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): నిర్దేశిత బొగ్గు లక్ష్యాన్ని సాధించిన ఉద్యోగులకు ఇన్సెంటివ్ ఇవ్వకపోవడం సరికాదని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా అన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఓసీపీలోని అన్నివిభాగాల కార్మికులను కలిసి వారిసమస్యలు తెలుసుకున్నారు. ఫిబ్రవరి నెలలోనే 161 శాతం ఉత్పత్తిని, 119 శాతం రవాణా చేసిన ఓసీపీ ఉద్యోగులకు ఇన్సెంటివ్ ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ యాజమాన్యం ఆపని చేయలేదని పేర్కొన్నారు. అలాగే క్యాంటీన్ నిర్వహణకు టెండర్ అయిపోయినా ఇంతవరకు నూతనంగా టెండర్ పిలవకపోవడం సరికాదన్నారు. జీఎల్ బంకర్, సీహెచ్‌పీ కార్మికులకు తాగునీరు లేక ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, కోశాధికారి నాగభూషణం, జీఎం కమిటీ చర్చల ప్రతినిధులు బద్రి బుచ్చయ్య, గొల్లపల్లి రాంచందర్, పిట్ కార్యదర్శి మోతె లచ్చయ్య, నాయకులు అఫ్రోజ్‌ఖాన్, మైనింగ్ స్టాఫ్ ఉపాధ్యక్షుడు అడ్డు శ్రీనివాస్, సత్తయ్య, సతీష్, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

● జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న అర్పిత మారంరెడ్డి

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): నేటి సమాజంలో మహిళలు వారికున్న హక్కులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి అన్నారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయం భవన సమావేశ మందిరంలో బేటీ బచావో బేటి పడావో, మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి మెంటల్ హెల్త్‌అండ్‌లీగల్‌రైట్స్ అవగాహన కార్యక్రమానికి హాజరై ఆమె మాట్లాడారు. నేటి సమాజంలో స్మార్ట్‌ఫోన్ వాడకం పెరగడంవల్ల మానవ సంబంధాలు బలహీన పడుతున్నాయన్నారు. సమయాన్ని వృథాచేస్తూ సమస్య ఎదురైనప్పుడు ఎవరికి చెప్పుకోకుండా మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, తొందరపాటు నిర్ణయాలు తీసుకుని చాలా మంది జీవితాలు కోల్పోతున్నారని వాపోయారు. స్మార్ట్‌ఫోన్ వాడకం తగ్గించి ఆరోగ్యంపై శ్రద వహించాలని, యోగా, వ్యాయామం అలవాటు చేసుకోవాలని సూచించారు. మానసిక ఒత్తిడికి గురైనప్పుడు సహాయంకోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్ 14416ను సంప్ర దించాలన్నారు. పనిప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ మోతిలాల్, సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్, ఉప వైద్యాధికారిని అనిత, మానసిక వైద్యనిపుణులు సునీల్, డాక్టర్‌ప్రసాద్, మోటివేషనల్ స్పీకర్ మధు కర్, ఐసీడీఎస్ సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, వైద్యులు, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.

రక్తదానం చేసేవారందరూ ప్రాణదాతలే

● కలెక్టర్ కుమార్ దీపక్



రక్తదానం చేస్తున్న యువకులు, చిత్రంలో కలెక్టర్ కుమార్ దీపక్, చర్చి ప్రతినిధులు

కాసిపేట, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): రక్తదానం చేసినవారందరు ప్రాణదాతలే అని మంచిర్యాల కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. బుధవారం సోమగూడెం కల్వరి మినస్ట్రీస్‌చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. తలసేమియా వ్యాధిగ్రస్తులు, గర్భిణులు, రోడ్డు ప్రమాదాలు జరిగిన వారికి రక్తం అవసరం ఉంటుందని తెలిపారు. ఎండాకాలంలో రక్తనిధి కేంద్రంలో రక్తం కొరత ఏర్పడి ఇబ్బందులు పడుతుండడాన్ని గుర్తించి సోమగూడెం కల్వరి మినీస్ట్రిస్, మంచిర్యాల రెడ్‌క్రాస్ సొసైటీ వారు రక్తదాన శిబిరం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. రక్తదాన శిబిరాలవల్ల రక్తం నిల్వలు పెరుగుతాయని దీంతో రక్తం అవసరం ఉన్న వారికి ఉపయోగపడుతుందన్నారు. బెల్లంపల్లి పరిసర ప్రాంతాల్లో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తనిధి కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రక్తదాన శిబిరంలో 83 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లు అందించి అభినందించారు. మెగారక్తదాన శిబిరాన్ని నిర్వహించిన కల్వరి మినిస్ట్రీస్ నిర్వాహకులు ప్రవీణ్, షారోన్‌లను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, బెల్లంపల్లి మాజీ జెడ్పీటీసీ కారుకూరి రాంచందర్, కాంగ్రెస్ నాయకుడు ముత్తినేని రవికుమార్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి మంచిర్యాల కేంద్రం ఇన్‌చార్జీ మధుసూదన్‌రెడ్డి, మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి, కాసిపేట ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్‌కే న్యూటెక్ గని తనిఖీ

శ్రీరాంపూర్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్‌లోని ఆర్‌కే న్యూటెక్ గనిని కార్పొరేట్ జీఎం(రక్షణ) చింతల శ్రీనివాస్, బెల్లంపల్లి రీజియన్ జీఎం(రక్షణ) రఘుకుమార్, ఆర్‌కే-7 గ్రూప్ ఏజెంట్ రాజేందర్ బుధవారం తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, డీపిల్లరింగ్ జరుగుతున్న గనులలో తీసుకుంటున్న చర్యలను పరిశీలించడానికి తాము వచ్చినట్లు పేర్కొన్నారు. ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని సూచించారు. వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించాలని, పని ప్రదేశాల్లో ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు, గని మేనేజర్ స్వామిరాజు, గని రక్షణాధికారి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం జిల్లా, సబ్ డివిజన్, మండల స్థాయిల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. నివాస ప్రాంతాలు, నిర్మాణ అనుమతులు, సరైన అనుమతులులేని అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి రిజిస్టర్‌లో వివరాలు నమోదుచేసి గ్రీవెన్స్ నంబర్ కేటాయించాలని ఆదేశించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రసాయిలో విచారించి 21రోజుల్లోగా సమస్యలను పరిష్కరించాలన్నారు. వయోవృదుల సంబంధిత దరఖాస్తులు అధికంగా వస్తున్నాయని, ఒంటరి మహిళ, దివ్యాంగుల సంబంధిత దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో డీసీపీ భాస్కర్, ఆర్డీవోలు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

నకిలీ పత్తి విత్తనాల నివారణకు చర్యలు

జిల్లాలో నకిలీవిత్తనాల విక్రయం, కొనుగోళ్లు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలను అరికట్టడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ పత్తి విత్తనాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో, మండలాల్లో పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నకిలీ విత్తనాలతో పంటలు సాగు చేస్తే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను నిలిపివేస్తామని హెచ్చరించారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, జిల్లా సరిహ ద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు చేపట్టాలని తెలిపారు. దళారులు ఇతర రాష్ట్రాల నుంచి నకిలీవిత్తనాలను తీసుకువచ్చి మోసానికి పాల్పడుతున్నారని, రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మాత్రమే నాణ్యమైన విత్తనాలను కొనాలని సూచించారు. కార్యక్రమంలో డీసీపీ భాస్కర్, జిల్లా వ్యవసాయాధికారి కల్పన, అధికారులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



లింగాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ రమేష్, పీఈటీ

దండేపల్లి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలం లింగాపూర్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు చెందిన 9వతరగతికి చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయస్థాయి నెట్‌బాల్ సబ్‌జూనియర్ పోటీలకు ఎంపికైనట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రామగిరి రమేష్, వ్యాయమా ఉపాధ్యాయుడు ముత్యం మహేందర్ బుధవారం తెలిపారు. ఇటీవల మహబూబ్‌నగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి నెట్‌బాల్ సబ్‌జూనియర్ పోటీల్లో లింగాపూర్ ఆదర్శ పాఠశాలకు చెందిన ఎం సాయికుమార్, బి బన్నీ అనే విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ నెల 27న హర్యానా రాష్ట్రంలో భివానిలో జరిగే జాతీయసాయి నెట్‌బాల్ పోటీలో విద్యార్థులు పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన ఇద్దరు విద్యార్థులను వారు అభినందించారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన కలిగి ఉండాలి

మంచిర్యాలక్రైం, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ప్రతీఒక్కరు ఎయిడ్స్‌వ్యాధి నివారణపై అవగాహన కలిగి ఉండాలని కాకతీయ యూని వర్సిటీ జాతీయ సేవాపథకం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ నారాయణ అన్నారు. మంచిర్యాల పట్టణంలోని వివేకవర్ధిని డిగ్రీకళాశాలలో కేంద్ర ప్రభుత్వం యువజన క్రీడల మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సేవాపథకం ఉమ్మడి ఆదిలాబాద్‌జిల్లా ప్రోగ్రాం అధికారుల మీటింగ్ రెడ్‌రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో హెచ్‌ఐవీ, ఎయిడ్స్ వ్యాధుల నిర్మూలన కోసం అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా వ్యాధి నివారణ కోసం చేపట్టాల్సిన చర్యలు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కన్వీనర్ చంద్రమోహన్‌గౌడ్, నిర్మల్ జిల్లా కన్వీనర్ అర్చన, ప్రిన్సిపల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ నారాయణ